క్లుప్తంగా

ప్రతిఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలి

మక్తల్: సమాజంలో ప్రతిఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని హిందూవాహిని ప్రాంత ప్రముఖ్ విభాగ్ ఉప్పల్ రాజన్న అన్నారు. గురువారం మక్తల్‌లో హిందూవాహిని ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హిందూ సమాజంలో యువకులు తప్పుడు దారిలో వెళ్లకుండా ఉండాలంటే క్రీడల వైపు దృష్టిపెట్టాలన్నారు. కార్యక్రమంలో పీఈటీ గోపాల్, రమేష్, లక్ష్మణ్, విజయ్‌కృష్ణ, గోవర్ధన్, నాని తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓటు వేయండి



నారాయణపేట: బీఆర్‌ఎస్ పాలనలో ప్రతి గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని బీఆర్‌ఎస్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు శ్రీపాద్ కులకర్ణి అన్నారు. గురువారం స్థానిక 12వ వార్డులో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. పట్టణాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని అత్యధికమెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాఘవేంద్రస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట: కర్నూల్ జిల్లా మంత్రాలయంలో గురువారం శ్రీ గురు రాఘవేంద్రస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో పీఠాధిపతిని కలిసి ఆశీర్వదం తీసుకున్నారు.

2న దేవేంద్రాచార్య ఆరాధన ఉత్సవాలు

అమరచింత: మండలంలోని నాగల్‌కడ్మూర్‌లో వెలసిన దేవేంద్రాచార్య మహాస్వాముల దివ్య ఆరాధనా మహోత్సవాలు నవంబర్ 2 నుంచి ప్రారంభమవుతున్నాయని మఠ నిర్వాహకుడు నరసింహాచారి తెలిపారు. ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను గురువారం సర్పంచ్ రాజేశ్వరమ్మతో పాటు గ్రామస్తులతో కలిసి విడుదల చేశారు. నవంబర్ 2 నుంచి 4వ తేదీ వరకు స్వామివారి ఆరాధన ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు భక్తులు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

అధికారులు లేకుండానే సీసీ రహదారి పనులు

అమరచింత: ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వేళ అధికారుల పర్యవేక్షణ లేకుండానే గ్రామంలో సీసీ రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మండలంలోని నాగల్‌కడ్మూర్‌లో సుమారు రూ.ఐదు లక్షలతో నిర్మించనున్న సీసీ రహదారి పనులకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నిధులు మంజూరుచేసి గత నెలలో పనుల కోసం భూమిపూజ చేశారు. దీంతో మూడు రోజుల కిందట గ్రామంలో సర్పంచ్ రాజేశ్వరమ్మ నేతృత్వంలో సీసీ రహదారి పనులను ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ చేపడుతున్నారు. పంచాయతీ రాజ్ ఏఈ నరేష్ సమక్షంలో జరగాల్సిన పనులు కేవలం గుత్తేదారు సమక్షంలో జరుగుతున్నాయి.



ఊట్కూరులో బాలత్రిపుర సుందరిగా అమ్మవారు



నర్వలో అన్నపూర్ణదేవిగా అమ్మవారు



దామరగిద్దలో లక్ష్మి అవతారంలో అమ్మవారు



నారాయణపేటలో నగరేశ్వరాలయంలో

అమ్మవారి దర్శనం.. భక్తుల పరవశం



నర్వలో భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



మరికల్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



నారాయణపేటలో అశోక్‌నగర్ మాలలాంభిక దేవాలయంలో కామైక్యదేవిగా..

నారాయణపేట రూరల్ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శక్తిస్వరూపిణి దుర్గమ్మ గురువారం ఐదోరోజు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని అంబాభవాని ఆలయంలో లలిత త్రిపుర సుందరిగా, సింగారంలోని భవానిమాత భద్రకాళి రూపంలో, నగరేశ్వరస్వామి ఆలయంలో లలితాదేవి అలంకరణలో, కోటకొండ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శాకాంబరీదేవిగా, అశోక్‌నగర్ మాలలాంభిక దేవాలయంలో కామైక్యదేవిగా దర్శనమిచ్చారు. అదేవిధంగా అయ్యప్ప స్వామి దేవాలయంలోని వైష్ణవిమాత, కోటకొండ కన్యకాపరమేశ్వరీ ఆలయం, శక్తిపీఠం, మహంకాళి, చౌడేశ్వరి, లోకాయపల్లి లక్ష్మమ్మ ప్రత్యేక అలంకరణలుచేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అష్టోత్తర శత నామావళి, శ్రీచక్ర కుంకుమార్చన చేపట్టారు.

అన్నపూర్ణదేవీగా అమ్మవారు

నర్వ: దేవీ శరన్నవ ఉత్సవాల సందర్భంగా గురువారం అమ్మవారు అన్నపూర్ణాదేవీగా భక్తులకు దర్శనిమిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని నర్వ, పెద్దకడ్మూర్, లంకాల్, బెక్కర్‌పల్లి, రాంపూర్ ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. లంకాల్‌లో అమ్మవారిని వివిధరకాల కూరగాయాలతో అలంకరించడంతో అమ్మవారు అన్నపూర్ణదేవీగా భక్తులకు అభ్యమిస్తుందని అర్చకులు అన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మక్తల్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో కన్యాకపరమేశ్వరీ ఆలయంలో గురువారం వాసవీ కన్యాకపరమేశ్వరీ అమ్మవారిని లక్ష్మి మాతా అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండలంలోని మాద్వార్‌లో బ్రహ్మంగారి దేవాలయం వద్ద దుర్గామాతకు ప్రత్యేక పూజలుచేశారు.

మరికల్: మండల కేంద్రంలోని శివాలయంలో అమ్మవారు సరస్వతీ దేవి అవతరంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు చేశారు. అలాగే కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మీదేవి అవతరంలో దర్శనమిచారు.

బాలత్రిపుర సుందరిగా అమ్మవారు..

ఊట్కూరు: మండలంలోని అంబాభవాని మందీర్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బాలత్రిపుర సుందరిగా అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం మహిళలు కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు అశోక్, సుధాకర్‌రావు, చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని నరగేశ్వర ఆలయంలో గురువారం వాసవీ కన్యాకపరమేశ్వరీ అమ్మవారిని లక్ష్మి మాతా అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో మహిళలు బతుకమ్మను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ ఆడి పాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన



నారాయణపేట పోలింగ్ కేంద్రంలో సూచనలు చేస్తున్న ఎంపీడీఓ

నారాయణపేట రూరల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటుచేస్తున్న పోలింగ్ కేంద్రాలను గురువారం ఎంపీడీఓ వెంకటయ్య పరిశీలించారు. వచ్చే నెలలో జరిగే శాసనసభ ఎన్నికల సందర్భంగా అవసరమైన సౌకర్యాల కల్పనపై పరిశీలించి సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశారు. తాగునీరు, వెంటిలేషన్, మూత్రశాలలు తదితర విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

మాగనూర్: మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ సతీష్‌కూమార్ సదర్శించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం మండలంలోని మందిపల్లి, కోల్పూర్, పర్మన్‌దొడ్డి, వడ్వాట్ పాఠశాలల పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సతీష్‌కూమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలోని కరెంట్, ఫర్నిచర్, నీటివసతి, మూత్రశాలలు, వృద్ధులు, దివ్యాంగులకోసం ర్యాంపులను పరిశీలించారు. అదేవిధంగా ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ శ్రీశైలం, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



పోలింగ్‌బూత్‌ను తనిఖీచేస్తున్న తహసీల్దార్

ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలి



మాట్లాడుతున్న చంద్రశేఖర్

మక్తల్: మండలంలోని చిత్తనూర్‌లో ఇథనాల్ కంపెనీని వెంటనే రద్దుచేయాలని కేఎన్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు డి.చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 15 గ్రామాలకు ఇథనాల్ కంపెనీ నుంచి వెలువడే వ్యర్థ పదార్థాలతో నీరు, గాలి, భూమి కలుషితమవ్వడమే పదార్థాలు మన్నెవాగులో కలువడంతో భూగర్భజలాలు, సాగునీరు, తాగునీరు విషపురితమై ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కంపెనీని రద్దు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బండారి లక్ష్మయ్య, వెంకట్‌రాములు, ఖలీల్, సుదర్శన్, మహదేవ్, బండారి నర్సప్ప, రాములు, లింగప్ప, రామచంద్రయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

బహుజనులపై కేసీఆర్ చిన్నచూపు



మాట్లాడుతున్న ఆవుల కుర్వ నరేందర్

మక్తల్: రాష్ట్రంలో బహుజనులపై కేసీఆర్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని నియోజకవర్గ నాయకుడు కుర్వ ఆవుల నరేందర్ అన్నారు. గురువారం పట్టణంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా అసెంబ్లీకి పోటీ చేస్తున్నానన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం తనవంతు కృషిచేస్తానని చెప్పారు. 10శాతం ఉన్న అగ్రకులాలకు చెందిన వారు రాజ్యాలు ఏలుతున్నారన్నారు. తమకు ఓటువేసి ఒక్కసారి అవకాశమివ్వాలని కోరారు. వెంకటన్న, గొర్రెల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, నాయకులు రాజప్ప, లింగం, యోగేందర్, ఎంపీటీసీ సభ్యుడు శివ, ఆశప్ప, గజలప్ప, సత్యం, బీరప్ప, నర్సింహా, బాలరాజు, సుధాకర్, బాలరాజు, సాయిబాబ ఉన్నారు.

చౌడేశ్వరీ ఆలయంలో హోమం



హోమంలో పాల్గొన్న భక్తులు

ఊట్కూరు: మండలంలోని చౌడేశ్వరీ ఆలయంలో మాత విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా గురువారం భక్తులు హోమం తదితర ప్రత్యేక పూజలు చేశారు. దేవతామూర్తులకు జలదివాసం, ధన్యాదివాసం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. శుక్రవారం చౌడేశ్వరీ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హన్మంతు, భక్తులు బుద్ధిమోనప్ప, తోటప్ప, సంతోష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

మండల సమావేశానికి అధికారుల డుమ్మా



మద్దూరు: ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి పలు శాఖలకు చెందిన అధికారులు డుమ్మకొట్టారు. గురువారం మండల పరిషత్ కార్యలయంలో ఎంపీపీ విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విద్యాశాఖపై ఎంఈఓ గోపాల్‌నాయక్ విద్యార్థులకు అల్పాహారం దసరా తర్వాత అందిస్తామని సభకు వివరించారు. ఇప్పటికే మధ్యాహ్నభోజన కార్మికులకు బిల్లులు చెల్లించలేదని ఎంపీపీ విజయలక్ష్మి ప్రశ్నించగా ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు. ఐసీడీఎస్‌పై సీడీపీఓ రోజా, సూపర్‌వైజర్ ప్రగతి నివేదిక చదివి వినిపించారు. ఐకేపీ ఏపీఎం నారాయణ ఇంటి సోలార్ విద్యుత్‌ప్లాంట్ 40శాతం సబ్సిడీపై కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని మహిళసంఘం సభ్యులై ఉండాలని సూచించారు. వ్యవసాయ, ఆరోగ్య, నీటిపారుదల, ఉపాధి, ఉద్యానవన, రెవెన్యూ, రోడ్లుభవనాలు, తదితర శాఖల అధికారులు హాజరుకాకపోగా ప్రగతి నివేదికలు అందజేయలేదు. ఎన్నికకోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి తీర్మానాలు చేయకుండానే సభకొనసాగింది.వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

కోస్గి: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. ఈ సందర్భంగా గురువారం కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీలో ఇంటింటి ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటువేయాలని కోరారు. అలాగే మండల పరిధిలోని పలు గ్రామాల్లో పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నాయకులు సలీం, దేవేందర్, ఖాజా, రామకృష్ణ, నర్సింహులు, రాజు, కలీం, వెంకటేష్, హైమద్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతకాలతో ముగిసిన జనరల్‌బాడీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శశికళ

మాగనూర్: రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశంలో గురువారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశాన్ని ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఎంపీడీఓ శశికళ ఎన్నికల నియమావళికి లోబడి ముగించారు. ఈ సమావేశానికి పలు శాఖల అధికారులతోపాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి శాఖ అధికారులు తప్పకుండా సమావేశానికి హాజరుకావాలని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, వైస్‌ఎంపీపీ తిప్పయ్య, ఎంపీటీసీలు ఎల్లారెడ్డి, సుదర్శన్‌గౌడ్, ఎంపీఓ జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర కల్పించాలి

మరికల్: పత్తికి కనీస మద్దతు ధర కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు కమల్, యాదయ్య, ఆంజనేయులు అన్నారు. మండలంలోని గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ఏడాది సరైన వర్షాలు లేక సగానికి పైగా దిగుబడులు తగ్గడంతో రైతులకు తీవ్రనష్టం వచ్చిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులను ఆదుకోవడం కోసం క్వింటాల్ పత్తికి రూ. 8, 500 పెంచాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం రూ. 7వేల లోపు ధర ఉండటంతో పంటలకు పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులను ఆదుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరారు.

కాంగ్రెస్‌లో చేరిక..



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న తిరుపతిరెడ్డి

కోస్గి: మండల పరిధిలోని ముక్తిపాడ్‌కి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. గ్రామానికి చెందిన సుమారు 60మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి తిరుపతిరెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.ఈమేరకు గురువారం ముక్తిపాడ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరు పార్టీలో చేరారు. టీపీసీసీ మెంబర్ వార్ల విజయ్‌కుమార్, రఘువర్ధన్‌రెడ్డి, అన్న కిష్టప్ప, గోవర్ధన్‌రెడ్డి, వేణుగోపాల్, మహిపాల్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, భాను నాయక్ పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు వీరారెడ్డి, ఖాజీపూర్ సర్పంచ్ వీరారెడ్డి, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, సుభాన్‌రెడ్డి, గోపాల్‌నాయక్, బీఆర్‌ఎస్ నాయకులు హన్మంత్‌రెడ్డి, చెన్నారెడ్డి గురువారం భూపాలపల్లి విజయభేరి యాత్ర వద్ద టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరారు. అలాగే కొడంగల్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి సమక్షంలో చెన్వార్ సర్పంచ్ లక్ష్మిభర్త చెన్నప్ప, ఉపసర్పంచ్ శశిపాల్ రెడ్డి, నీల్యానాయక్, హన్మనాయక్, మోహన్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, సోమ్లానాయక్, రవినాయక్, రాంసింగ్, రమేష్‌నాయక్ కాంగ్రెస్‌లో చేరారు. నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన వీరారెడ్డి

కనులపండువగా బతుకమ్మ వేడుకలు



నారాయణపేటలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు



నారాయణపేటలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి



నారాయణపేటలో ఎస్‌వీఎస్ జూనియర్ కళాశాలలో బతుకమ్మతో..

నారాయణపేట: పట్టణంలోని రెండోవార్డులో కౌన్సిలర్ జొన్నల అనిత, ఎనిమిదో వార్డులో కౌన్సిలర్ అమ్మపల్లి శిరీష ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఘనంగా కొనసాగాయి. ఈ సంబరాల్లో ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డి సతిమణి స్వాతిరెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. కార్యక్రమంలో మార్కెట్‌చైర్‌పర్సన్ మొసటి జ్యోతి, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, కౌన్సిలర్ బండి రాజేశ్వరి, మహిళలు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్: పట్టణంలోని ఎస్‌వీఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేషమ్మ బతుకమ్మకు పూజలు చేశారు. అనంతరం మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు సాంప్రదాయబద్ధంగా బొడ్డెమ్మలు వేశారు. అంతకుముందు ఆయా కళాశాలలో వివిధ రకాలైన పూజలతో చక్కటి బతుకమ్మలను తయారు చేశారు. సంబరం ముగిసిన వెంటనే కొండారెడ్డిపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఐదోరోజు పట్టణంలోని శాతవాహనకాలనీ, అశోక్‌నగర్, సత్యసాయికాలనీ, సాయివిజయకాలనీ, బాపూనగర్, టీచర్స్‌కాలనీ, ధూల్‌పేట, సుభాష్‌రోడ్డు, సరాఫ్‌బజార్, పత్తిబజార్, బీసీకాలనీ వీధులన్ని బతుకమ్మపాటలతో హోరెత్తిపోయాయి. ఆయా కాలనీల్లో మహిళలు పూలతో బతుకమ్మను తయారుచేసి సాంప్రదాయ వస్త్రాధారణతో ఆడిపాడారు. కోలాటాలు, దాండియా ఆటలతో బతుకమ్మ పాటలకు బొడ్డెమ్మలు వేస్తూ ఎంతో అలరించారు. అనంతరం కొండారెడ్డి పల్లి చెరువులో నిమజ్జనం చేశారు.



సింగారంలో బతుకమ్మలతో వస్తున్న చిన్నారులు



నారాయణపేటలో శాతవాహన కాలనీలో..

భారీ మెజార్టీతో గెలిపించుకుందాం



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

దామరగిద్ద: ప్రజా సంక్షేమం అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు భీమయ్యగౌడ్, ఎంపీపీ నర్సప్ప, విండో అధ్యక్షుడు ఈదప్ప, తిప్పన్న, బీఆర్‌ఎస్ యువజన సంఘం అధ్యక్షుడు బస్వరాజ్ అన్నారు. గురువారం మండలంలోని మద్దెల్‌బీడ్, దామరగిద్ద తాండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. బీఆర్‌ఎస్ గెలిస్తే పేదలకు 400లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తుందన్నారు. రైతుబంధు, ఆసరా పింఛన్‌లను దశలవారీగా పెంచుతుందన్నారు. ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసి ఎస్‌ఆర్‌రెడ్డి గెలుపునకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కన్కిరెడ్డి, యువజన విభాగం నాయకులు పుట్టిఅంజి, అశోక్‌గౌడ్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.